www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609

సోమవారం

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 15, ఏప్రిల్ 2024

సంపుటి: 5 సంచిక: 326, పేజీలు: 12, వెల: రూ.5/-





133వ జయంతి పురస్కరించుకొని ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఇతర నేతలు

## పాలమూరు యూనివర్సిటీకి
# జైపాల్ రెడ్డి పేరును పెట్టాలి

**దివంగత మహానేత ఎస్.జైపాల్ రెడ్డి జీవితం తెరిచిన పుస్తకం**

**తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన భూమి పుత్రుడు**

**తెలంగాణ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సగరపు ప్రసాద్**

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14: కేంద్ర మాజీ మంత్రి ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత, విశిష్ట విలువలతో అలుపెరుగక జీవితాంతం, ప్రజాసేవకే అంకితమైన దివంగత మహానేత ఎస్.జైపాల్ రెడ్డి జీవితం తెరిచిన పుస్తకం అని తెలంగాణ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్ సగరపు అన్నారు. ఎస్.జైపాల్ రెడ్డి జీవితం అందరికీ మార్గదర్శం, రేపటి తరానికి ఆదర్శప్రాయం అన్నారు. విలువల రాజకీయాలను నిలబద్దం ప్రజాస్వామి పాలన పత్రికను రాజానీతజ్ఞుడు సమకాలిన రాజకీయాల్లో మహా వక్తగా దేశం కీర్తించిన గొప్ప పార్లమెంటేరియన్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కీలక భూమిక పోషించిన భూమి పుత్రుడు నమ్మిన సిద్ధాంతాల కోసం యుక్త వయసు నుండి జీవిత



చరమకం వరకు కట్టుబడిన మహా నాయకుడు మహనీయుడు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిసిన సందర్భంలో పాలమూరు యూనివర్సిటీకి ఎస్.జైపాల్ రెడ్డి పేరు నామకరణ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాసారు. ఈ లేఖ విడుదల చేసిన వారిలో బి.శ్రీనివాస్ రెడ్డి, ద్వారకేష్ తదితరులు పాల్గొన్నారు.



## డా బి.ఆర్. అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని నివాళ్ళులర్పించిన టీజీవో నాయకులు

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14: తెలంగాణ గెజిటెడ్ అధికారులు కేంద్ర సంఘం అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాసరావు గారి ఆధ్వర్యంలో భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత, డా? బి.ఆర్. అంబేద్కర్ గారి 133వ జయంతిని పురస్కరించుకొని ట్యాంక్ బండ్ చౌరస్తాలోని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళ్ళులు అర్పించడం జరిగింది. అనంతరం ఏలూరి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ అంబేద్కర్గారి అలోచనలు, ఆశయాల కోసం ఉద్యోగులందరూ కలసి పనిచేయాలని, ఆ మహనీయుని ఆశయాల దిశగా అందరం ముందుకు సాగుదామని ఈ సందర్భంగా ఉద్యోగులకు పిలుపునించారు.

ఈ కార్యక్రమంలో టిజివో ప్రధాన కార్యదర్శి ఎ. సత్యనారాయణ, అసోసియేట్ అధ్యక్షులు బి.శ్యామ్, ఉపాధ్యక్షులు ఎ. జగన్మోహన్రావు, కోశాధికారి ఎమ్. ఉపేందర్రెడ్డి, జాయింట్ సెక్రటరీ ఎ. పరమేశ్వర్రెడ్డి, మహిళా ప్రతినిధి జి.దీపారెడ్డి, అర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.రామకృష్ణ, కార్యనిర్వాహక సభ్యుడు పి. యాదగిరి, సలహదారులు టి.రవీందర్ రావు, జి. పురుషోత్తమ్మి, వి.సురేష్ తదితర టిజివో నాయకులు పాల్గొని డా? బి.ఆర్. అంబేద్కర్ గారికి నివాళ్ళు అర్పించడం జరిగింది అని ఎ.సత్యనారాయణ టీజీవో రాష్ట్ర ప్రధానకార్యదర్శి అన్నారు.



## జహీరాబాద్ నియోజకవర్గం
# బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్ని ఝూఠా హామీలు**

**2 లక్షల రుణమాఫీ అన్నారు మాట తప్పారు**

**మహాలక్ష్మి పేరిట 2500 మహిళలకు ఇస్తా అని మోసం చేసారు**

**కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తామన్నారు. మాట తప్పారు**

**రైతుబంధు 15 వేలకు పెంచుతా అని మోసం చేసారు**

**ఈ హామీలు అమలు చేసే దాకా కాంగ్రెస్ ను నీలాదీయాలి**

**మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీష్ రావు**

జహీరాబాద్, 14 ఏప్రిల్, వెలుతురు : రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చని రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా పోస్ట్ కార్డు ఉద్యమాన్ని ప్రార్భంభిస్తామని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో స్థానిక శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు అధ్యక్షతన నిర్వహించిన బి ఆర్ యస్ ముఖ్య కార్యకర్తల సమావేశనికి ముఖ్య అతిధులుగా మాజీ మంత్రి హరీష్ రావు, బి ఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ ఈ పార్లమెంట్ ఎన్నికలు పూర్తయ్యేలోపు నెరవేర్చకపోతే వదిలి పెట్టేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ ఎక్కడ మీటింగ్ పెట్టినా భారీ స్పందన వస్తోందని, గాలి అనిల్ కుమార్ని గెలిపించాలన్న లక్ష్యంతో కేసీఆర్ అందోల్ లో మీటింగ్ పెట్టారని హరీష్ రావు పేర్కొన్నారు. ఈ సభకు ప్రతి ఊరి నుంచి పెద్ద ఎత్తున బి ఆర్ ఎస్ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి మీటింగ్ ను విజయవంతం చెయ్యాలని ఆయన సూచించారు. క్షేత్ర స్థాయిలో బీఆర్ఎస్ కు ఆదరణ పెరుగుతోందన్నారు. రానున్న ఎంపీ ఎన్నికల సందర్భంగా త్వరలో జహీరాబాద్ లో కెసిఆర్ ద్వారా రోడ్ షో నిర్వహించనున్నామని తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బి ఆర్ ఎస్ పరిస్థితి చాలా బాగుందని, ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ఇక్కడి నుండి భారీ మెజారితో విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కాబినెట్ లో ఒకరు కూడా మైనార్టీ వర్గానికి చెందిన వారికి స్థానం కల్పించలేదని విచారం వ్యక్తం చేశారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ, 500 బోనస్ ఇచ్చి వడ్లు కొంటా అని మాట తప్పారన్నారు. మహిళలకు మహాలక్ష్మి పేరిట 2500 మహిళలకు ఇస్తా అని మోసం చేసారని, అవ్వా, తాతకు 4వేల పింఛన్ అన్నారు. ఇప్పటికి ఒక్కొక్కరికి 8 వేలు బాకీ పడ్డారన్నారు. అదేవిదంగా రైతుబంధు 15 వేలకు పెంచుతా అని మోసం చేసారన్నారు. మహిళలకు కళ్యాణ లక్ష్మి తో పాటు తులం బంగారం ఇస్తామని మాట తప్పారని అన్నారు. పనులు ప్రారంభమైన సంగమేశ్వర ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసి జహీరాబాద్ రైతుల నోటికాడి ముద్దను ఎత్తకొట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీ పదేళ్ల పాలన పై, కాంగ్రెస్ పార్టీ 4 నెలల పాలన పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ రహస్య ఒప్పందం చేసుకున్నాయని, రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకోవడానికి బీజేపీతో మూలాఖత్ అయ్యాడని హరీష్ రావు ఆరోపించారు.

బీజేపీని గెలిపించేందుకు రేవంత్ రెడ్డి కొన్ని స్థానాల్లో డమ్మీ అభ్యర్థులను నిలపెట్టాడని విమర్శించారు. కాంగ్రెస్ కు ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టే అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ కు ప్రజలు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కసి తీర్చుకుంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నుండి భారీ ఎత్తున కార్యకర్తలు, పార్టీ అభిమానులు హాజరయ్యారు.

# డా. బిఆర్ అంబేడ్కర్ జీవితం మనందరికీ స్ఫూర్తిదాయకం

**- కాట శ్రీనివాస్ గౌడ్**

ముత్తంగి వెలుతురు ఏప్రిల్ 14: భారతరత్న, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 133వ జయంతి సందర్భంగా పటాన్ చెరు మండలం ముత్తంగి గ్రామంలోని అంబేద్కర్ గారి విగ్రహానికి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ప్రజలందరికీ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి శుభాకాంక్షలు తెలుపుతూ భారతదేశ నిర్మాత,భారత సమాజాన్ని సమూలంగా ప్రజాస్వామికరించిన ఏకైక గొప్ప సాంఘిక విప్లవకారుడు, విద్యావేత్త,మేధావి,మన దేశ రాజ్యాంగ రూపకర్త,బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ సేవలను స్మరించుకోవాల న్నారు. బడుగు, బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడి



ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కట్టుబడి ఉండాలని, ఆయన రూపొందించిన రాజ్యాంగమే తెలంగాణ రాష్ట్రానికి జీవం పోసిందని గుర్తు చేసుకున్నారు. ఆయన స్ఫూర్తితోనే ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలు, వెనుకబడిన వర్గాల అభ్యున్న తికి పాటు పడుతుందని అన్నారు. దళితుల అభ్యున్నతిలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు.

# రాజ్యాంగమే దళితులకు రక్షణ కవచం...

**కార్పొరేట్ దిగ్గజాల కోసమే బిజెపి పార్టీ.**

**అంబేద్కర్ కృషివల్లే బడుగుల అభివృద్ధి.**

**డిహెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్**

వెలుతురు హనుమకొండ ఏప్రిల్ 14: భారతదేశంలో బడా కార్పొరేట్ కంపెనీల ప్రయోజనాల కోసమే కమలం పార్టీ పని చేస్తుందని నడిపిస్తుందని హిందుత్వ రాష్ట్ర సాధనకు రాజ్యాంగం అడ్డుగా ఉందని ఆ కంపెనీలు ఆదేశించడం వల్లే ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లోని బిజెపి రాజ్యాంగాన్ని రద్దు



చేయడానికి పూనుకుంటుందని మెజారిటీ ప్రజల అభివృద్ధికి బాటలు వేసిన భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందితి అని దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్ పి ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ అన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవం వంగపాహడు గ్రామం లో ర్యాలీ నిర్వహించి. అంబేద్కర్ గారికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ

బిజెపి నరేంద్ర మోడీకి ఆదాని అంబానీలు అండగా నిలుస్తున్నారని ఆదాని అంబానీల ప్రయోజనాల కోసమే దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని బడుగు బలహీన వర్గాలకు ఉపయోగపడకుండా, బడా కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడే విధంగా కారు చౌకగా అమ్మేస్తున్నారని చెప్పారు అంబేద్కర్ రాజ్యాంగం రూపొందించిన తర్వాతే మెజారిటీ శూద్రులకు చదువు వచ్చిందన్నారు బ్రిటిష్ ఇండియా కాలంలో కొద్ది మంది మాత్రమే చదువుకున్నారని మెజారిటీ ప్రజలకు మను అధర్మం చదువును నిషేధించిందన్నారు.రాజ్యాంగం రద్దుకు జరుగుతున్న కుట్రలను తిప్పికొట్టాలన్నారు. రాజ్యాంగ రక్షణ బాధ్యత దేశ ప్రజలందరి పైన ఉందన్నారు బిజెపి అధికారంలో ఉండగా రాజ్యాంగానికి రక్షణ ఉండదన్నారు.తద్వారా దేశ ప్రజలకే రక్షణ ఉండదన్నారు. నిత్యం దాడులు





దౌర్జన్యాలు గ్యాంగ్ రేపులు మత ఉన్మాద చర్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని చెప్పారు అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం అంటే రాజ్యాంగ మౌలిక లక్ష్యాలను చిత్తశుద్ధితో అమలు చేయాలన్నారు. జిడిపి ప్రకృతి వనరులు ఆ బడా కార్పొరేట్ శక్తుల చేతుల్లో ఉండాలంటే వారికి రాజ్యాంగం అడ్డుగా ఉందని దాన్ని తొలగించి ఆర్ఎస్ఎస్ ను నడిపించే మనుస్మృతి నీ ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెడుతున్నారని చెప్పారు. దానివల్ల కొద్దిమంది ప్రయోజనాల కోసం దేశం అనిగిమనిగి ఉండాల్సి ఉంటుందన్నారు భారత రాజ్యాంగాన్ని చిత్తశుద్ధితో అమలు చేస్తే మెజారిటీ ప్రజలకు మేలు జరుగుతుందన్నారు మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ముందు దేశం పలు సవాళ్లను ఎదుర్కొంటుందని రాజ్యాంగ శక్తులకు మనస్మృతి శక్తులకు మధ్య జరుగుతున్న యుద్ధంలో సామాజిక తరగతులు సామ్యవాద లౌకిక శక్తుల వైపు నిలబడాలని పిలుపునిచ్చారు.


దేశంలో మూడు వేల ఏళ్లుగా మూడు రాజ్యాంగాల అమల్లోకి వచ్చాయని మనుస్మృతి రాజ్యాంగం, బ్రిటిష్ ఇండియా రాజ్యాంగం, భారత రాజ్యాంగం ఇందులో అత్యంత ప్రగతిశీలమైంది గా, అట్టడుగు పేదల పక్షాన నిలబడ్డ ఏకైక గ్రంథం భారత రాజ్యాంగం మాత్రమేనని ఆయన కొనియాడారు. ఈ సమావేశం లో డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిమ్మల మనోహర్, రొంటాల దేవా, దోమ కొమరయ్య, కంచర్ల వనజ, పద్మ, శారద, కవిత లక్ష్మమ్మ,సరిత, రాణి, కమల , మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన ప్రజా నాయకుడు అంబేద్కర్

**- కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

రాజేంద్రనగర్ (వెలుతురు): బాబా సాహెబ్ అంబేద్కర్ నిజమైన ప్రజానాయకుడు అన్నారు చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ ఎక్స్ రోడ్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

అనంతరం కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ మార్గం అందరికీ ఆచరణీయం అన్నారు. అంబేద్కర్ ఆలోచనలు ఆయన రాసిన రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ఆధారంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి గుర్తు చేశారు. ఇవాళ్టికి దేశంలో ప్రజలంతా హక్కుల తో జీవిస్తున్నారంటే దానికి కారణం అంబేద్కర్ రాసిన రాజ్యాంగమేనని కొనియాడారు. అమెరికా ఇంగ్లాండ్ లాంటి దేశాల్లో గొప్ప గొప్ప చదువులు చదివిన అంబేద్కర్ తన విజ్ఞానం, మేధస్సు ను కలిపి భారత రాజ్యాంగాన్ని రూపొందించారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. అయితే కేసీఆర్ లాంటి కొంతమంది స్వార్థ పూరిత నాయకులు భారత రాజ్యాంగాన్ని మారుస్తామంటూ తమ సంకుచిత బుద్ధిని బయట పెట్టుకున్నారని గుర్తు చేశారు. అలాంటివారికి ప్రజలు ఎలా బుద్ధి చెబుతారో గత ఎన్నికల్లో చూసామన్నారు. కాంగ్రెస్ పార్టీ కూడా అంబేద్కర్ కు సరైన గౌరవం



ఇవ్వకుండా ఆయన విలువలను, ఆశయాలను విస్మరించిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- ముమ్మారెడ్డి ప్రేమ కుమార్..**



**కూకట్‌పల్లి, వెలుతురు:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా నియోజకవర్గంలోని కేపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ లో జనసేన పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించి, అంబేద్కర్ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మోతీ నగర్, మూసాపేట్ చిత్తారమ్మ దేవాలయ సమీపంలో జనతా నగర్, మూసాపేట్ వై జంక్షన్ లోని దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం మేడ్చల్ జిల్లా వారు నిర్వహించిన బాలానగర్, బోయినపల్లి, బేగంపేట వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సంధర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ అంటరాని వారిపై వివక్షను రూపుమాపడానికి స్త్రీలు, కార్మికుల హక్కుల కోసం పోరాడటానికి అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశాడని అన్నారు. అందుకే ఆయన జన్మదినాన్ని 'సమానత్వ దినోత్సవం' అంటారని గుర్తు చేశారు.

భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పిగా డాక్టర్ అంబేద్కర్ పాత్రను కీర్తించారు. న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వ సూత్రాలను సమర్థించే రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఆయన చేసిన కృషిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో కూకట్‌పల్లి నియోజకవర్గంలోని జనసేన నాయకులు, పలు అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# దేశం అభివృద్ధి కోసం బీజేపీని గెలిపించాలి

**బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి**



**రాజేంద్రనగర్ (వెలుతురు):** రాజేంద్రనగర్ డివిజన్ ఉప్పర్ పల్లి పార్టీ కార్యాలయంలో రాజేందర్ నగర్ డివిజన్ అధ్యక్షులు బాబురావు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ వై శ్రీధర్ బొక్క బాల్ రెడ్డి మక్తల్ అసెంబ్లీ ప్రబారి మాట్లాడుతూ 15 ,16 వ తేదీ ప్రతి ఒక్క పోలింగ్ బూత్ బిజెపి ప్రచారం ఉదయం 7:00 గంటల నుండి ప్రతి ఒక్క పోలింగ్ బూత్ లో ప్రచారం నిర్వహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏవైతే లబ్ధిదారుల లిస్టు (బెనిఫిషర్ లిస్ట్) ఉన్నారు వాళ్ల దగ్గరికి వెల్లి టెలిఫోన్ మిస్డ్ కాల్ ఇయ్యాలి ప్రతి ఒక్క ఓటర్ ని జరగబోయే ఎలక్షన్లలో దేశ అభివృద్ధి కోసం మన పిల్లల భవిష్యత్తు కోసమే మనమందరం బాగుకోసం బిజెపిని గెలిపించాలని పిలుపునివ్వడం జరిగింది.

కి ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గోనె శ్రీకాంత్ రెడ్డి, మల్లేష్ పద్మ, శ్రీనివాస్ రెడ్డి వెంకటేష్ రాకేష్ నాగమణి కర్ణాకర్ శ్రీధర్ రెడ్డి శ్రీరామ్ రాజ్ పాల్ స్వప్న మంజుల తదితరులు పాల్గొనడం జరిగింది

# అంబేద్కర్ బాటలో నేటి సమాజం సాగాలి

**- యస్టీయు సిద్దిపేట జిల్లా**

**సిద్దిపేట టౌన్, వెలుతురు ఏప్రిల్14:** అక్షర రూపమైన భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ బాటలో నేటి సమాజం సాగాలని యస్టియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పట్నం భూపాల్ ప్రధాన కార్యదర్శి మ్యాడ శ్రీధర్ అన్నారు అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలవేసి వారు మాట్లాడుతూ నేడు భారత దేశ ప్రజలంతా కూడా స్వేచ్ఛగా బతుకుతున్నారంటే అందుకు భారత రాజ్యాంగ నిర్మాణమే కారణమని భారత రాజ్యాంగ నిర్మాణం కోసం అంబేద్కర్ యొక్క సేవలు అమోఘమని బాబా సాహెబ్ అంబేద్కర్ యొక్క ఆశయాల కనుగుణంగా భారతావని సాగాలని అన్నారు.

రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మట్టపల్లి రంగారావు రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి కార్యదర్శి లింగారెడ్డి యస్టీయు నాయకులు లింగ శ్రీనివాస్ బిక్షపతి రాచకొండ భూపాల్ ఉంద్రాళ్ళ రాజేశం గణేష్ కంతుల రాములు మంగళంపల్లి శ్రీనివాస్ శ్రీకాంత్ వేణుగోపాల్ బాల నరసయ్య యాదగిరి చిట్టంపల్లి శ్రీనివాస్ కృష్ణమూర్తి చంద్రశేఖర్ బస్వ రాజ్ కుమార్ తాళ్ళ శ్రీనివాస్ నీదం గురువయ్య రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్ (వెలుతురు):** రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ రాజేంద్రనగర్ లో



లక్ష్మీగూడలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పి స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి దేశంలోనే ప్రముఖ న్యాయకుడిగా ఆర్థికవేత్తగా సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎంతో ప్రసిద్ధిగాంచారని అన్నారు.



# గన్నేరువరంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గన్నేరువరం, వెలుతురు, ఏప్రిల్ 14:** మండల కేంద్రంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్ర హానికి ప్రజాసంఘ నాయకులు, అంబేద్కర్ వాదులు, ఆయా గ్రామాల ప్రజలు, కలిసి పూలమాలలు వేసి, కేకులు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. మహనీయుల జీవిత చరిత్ర గురించి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శమయం, స్ఫూర్తి దాయకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంబేద్కర్ సంఘం ప్రెసిడెంట్ న్యాత కిషన్, మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జేరిపోతుల మహేందర్ (న్యాయవాది), సీనియర్ అంబేద్కర్ సంఘ నాయకులు కవ్వంపెల్లి రాజయ్య, న్యాతా స్వప్న- సుధాకర్ లు, బమండ్ల రవీందర్, మాతంగి అనిల్, అల్వాల కోటి, కల్లెపెల్లి భూమయ్య, అంజిరెడ్డి, మీసాల ప్రభాకర్, వెదిరే విజేందర్, రాజేందర్, నగునూరు చుక్కయ్య మధుబాబు, ప్రవీణ్, లక్ష్మణ్ రాజ్ కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పొంగిన అభిమానం

**తుర్కయంజాల్,వెలుతురు:** తుర్కయంజాల్ మున్సిపాలిటీ భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి గ్రామంలో ఘనంగా నిర్వ హించడం జరిగింది. ఆటపాటలతో నిర్వహించిన ఈ ర్యాలీలో యువకులు యొక్క ఉత్సాహం జై భీమ్ నినాదాలతో ఓరెత్తించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు


**రాజేంద్రనగర్ (వెలుతురు):** రాజేంద్రనగర్ సర్కిల్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు నర్సింగ్ రావు సూర్యం శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు శాసనసభా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎంపీ రంజిత్ రెడ్డి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ బీజేపీ ఎంపీ అభ్యర్థి కొండా విశ్వశ్వర్ రెడ్డి మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్



కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు ఈ కార్యక్రమం లో వివిధ పార్టీల నాయకులు దళిత సంఘాల నాయకులు పాలుగోన్నారు

# డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**జహీరాబాద్, 14 ఏప్రిల్, వెలుతురు :** సంగారెడ్డి జిల్లా జహిరాబాద్ పట్టణంలో డాక్టర్ బాబా సాహేబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో తెలంగాణ ఫిలిం డెవలప్మెంట్ సంస్థ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం.ఉజ్వల్ రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికీ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కోహీర్ మరియు జహీరాబాద్ మండల జెడ్పీటీసీలు జి.రాందాస్ గారు, నాగిశేట్టి రాథోడ్, యం.పి.పి ప్రియాంక గుండారెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ గోల్ల.భాస్కర్ యాదవ్, సంగారెడ్డి జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు యం.డి.ముల్తానీ, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.నర్సింహారెడ్డి, జహీరాబాద్ వైస్ యం.పి.పి. బి.రాములు, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షులు జమిలాలోద్దీన్, ఇమామ్ పటేల్, మైనోద్దీన్ పటేల్,యం.టి.సి నర్సింహులు, జహీరాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.గోపాల్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముబీన్, మాజీ కౌన్సిలర్లు అక్తర్ గోరీ, బాబా పటేల్, మల్లా రెడ్డి, సుభాష్ రెడ్డి, భీమశంకర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్లా ప్రతాప్ రెడ్డి, యెన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, అనంత నవీన్, యెన్ ఎస్ యు ఐ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి, శాంత్ కుమార్, జి.కిరణ్ గౌడ్, జుబేర్ పటేల్ , జహీరాబాద్ మైనార్టీ అధ్యక్షుడు జావిద్, జగదీశ్వర్ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి, కోహీర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మోసీన్, నర్సింహా యాదవ్, అక్షయ్ జాడే, సంజీవరెడ్డి, ప్రతాప్ రెడ్డి , జుబేర్ ఇస్మాయిల్, ప్రమోద్,బి.మల్లీఖార్జున్, నసీర్, రాకేశ్ ,జగన్, మరియు కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జరిగిన అంబేద్కర్ జయంతి

**ఖమ్మం టౌన్, వెలుతురు:** ఖమ్మం టౌన్‌లోని స్థానిక 18వ డివిజన్‌లో 134వ అంబేద్కర్ జయంతి ఘనంగా జరిపారు. ఈరోజు మనం ఇలా స్వేచ్ఛగా ఉన్నామంటే అది భారత రత్న శ్రీ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి కృషి ఫలితమే అని కాంగ్రెస్ నాయకుడు తుపాకుల శ్రీను అన్నారు. ప్రతి



ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలు నెరవేర్చాలని అలాగే కుల మత వర్గ భేదం లేకుండా సమానత్వం పాటించాలని పేర్కొన్నారు అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు . ఈ కార్యక్రమంలో కూరపాటి ఉదయ్,చిలుకూరి ఉపేందర్, కృష్ణ , రామకృష్ణ, బనోతు శ్రీను, కూరపాటి మురళి పాల్గొన్నారు.

# శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాల పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**రాజేంద్రనగర్ (వెలుతురు):** శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2002-2003 పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు దాదాపు 21 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదవిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ, విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన



చదువు చెప్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించారు. ప్రస్తుతం వారు స్థిరపడ్డ రంగాలు, అనుభవాలను మిత్రులతో పంచుకున్నారు. ఒకరినొకరు ఆత్మీయంగా పలుకరించుకొని ఆలింగనం చేసుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొని ముఖాల్లో వెలుగులు నిండాయి. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు మధుర జ్ఞాపకాలను తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ పడమటి శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయులు నిరంజన్, శ్రీశైలం, అశోక్ కుమార్, మల్లయ్య, చారీ, ఇస్మైల్, కిషన్, సురేందర్ రెడ్డి, నాగయ్య, జినాత్ ఉనిసా తదితరులు పాల్గొన్నారు.



## డా.బీఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం...

**శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్**

**శేర్లింగంపల్లి, వెలుతురు:** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కొనియాడారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మాదాపూర్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ లో డాక్టర్.బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలను ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సమసమాజ స్వాప్నికుడు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు ఎనలేనివని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజలకు అన్నదానం చేశారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్‌కి ఘన నివాళులు

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 14 (వెలుతురు):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా శంకర్‌పల్లి మండలం కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి



పూలమాలతో నివాళులు అర్పిస్తున్న ఎస్ టి యు ట్ ఎస్ జిల్లా అధ్యక్షులు పుట్టపాక ప్రవీణ్ కుమార్, జిల్లా అసోసియేటెడ్ ఎండి తాహేర్ అలీ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు నెరవేరాలని వారు మాట్లాడారు. ఈరోజు రోజు మన దేశంలో ఇంత స్వేచ్ఛగా జీవించడానికి కారకులైన అంబేద్కర్‌కి మా ఘన నివాళులు అన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు న్యాయం చేసిన ఘనులు అంబేద్కర్ అని కొనియాడారు. శంకర్ పల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాగేష్, శృనివాసరెడ్డి, రామ కృష్ణ, హరి, మేడ్చల్ జిల్లా దుండిగల్ మండలం అధ్యక్షులు వెంకటేశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం..

**- వడ్డేపల్లి రాజేశ్వర్ రావు..**



**కూకట్‌పల్లి, వెలుతురు:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి వై జంక్షన్ లో దళిత ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఆ మహనీయుని బాటలో మనమందరం నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దళితుల ఐక్య వేదిక సభ్యులు, అంబేద్కర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు...

**అనాధాశ్రమంలో పండ్లు, మజ్జిగ పంపిణీ చేసిన శిరీష సత్తూర్**

**శేర్లింగంపల్లి, వెలుతురు:** భారత రాజ్యంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిహెచ్ఎంసి కార్మికులు కృష్ణ , వరుణ్, మల్లికార్జున,అజయ్ ఏర్పాటుచేసిన జయంతి వేడుకల్లో అవని స్వచ్ఛంద సంస్థ



వ్యవస్థాపకురాలు శిరీష సత్తూర్ ముఖ్యఅతిథిగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాల బాలికల అనాథ ఆశ్రమంలో వారు పండ్లు,మజ్జిగ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా శిరీష సత్తూర్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఇలాంటి సేవ కార్యక్రమం చెయ్యడం చాలా ఆనందంగా ఉందని వెల్లడించారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించండి

**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్**

**కరీంనగర్,(వెలుతురు న్యూస్):** బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు సమానమైన అవకాశాలు, హక్కులు కల్పిస్తూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రమాదంలో నెట్టడానికి ప్రయత్నిస్తుందని ఈ తరుణంలో భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ అన్నారు.

అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ దేశాన్ని పాలిస్తున్న నరేంద్రమోడీ ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చడానికి కుట్ర చేస్తోందని ఈ తరుణంలో దేశ ప్రజలు సంఘటితంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగ భిక్షతో వచ్చిన కుహనా మతోన్మాదులు బడుగు బలహీన వర్గాల ప్రజలను రాజ్యాంగ ఫలాలకు దూరం చేసెందుకు మోడీరాజ్యాంన్ని అమలు చేయాడానికి జరుగుతున్న కుట్రలను భారత సమాజం తిప్పికొట్టాలని అన్నారు.

దేశాన్ని వరుసగా రెండు సార్లు పాలించిన నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలి కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి, కార్మిక హక్కులను కాలరాసి, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా దేశ సంపదను అదాని, అంబానిలకు కట్టబెట్టి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో

మూడవ సారి దేశంలో బీజేపీ అధికారంలోకి వస్తే



రాజ్యాం గాన్ని మార్చేస్తామని నిస్సిగ్గుగా బిజెపి నేతలు ప్రకటిస్తున్నారనీ తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని మంట కలుపుతూ భారత దేశ ఆర్థిక స్వావలంబనను దెబ్బతీస్తున్నారని పేర్కొన్నారు.

బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం మతోన్మాదాన్ని రెచ్చగొట్టి ప్రజల మధ్య విద్వేషాలు పెంచుతూ శాంతి సమగ్రతను విచ్ఛిన్నం చేయడానికి చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు.

ప్రభుత్వ రంగాన్ని దెబ్బతీసి రిజర్వేషన్లకు అర్థం లేకుండా చేస్తూ రిజర్వేషన్లు ప్రమాదంలోకి నేడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నరేంద్రమోడీ పాలనలో సామాజిక న్యాయం మాటల్లోనే తప్ప చేతల్లో లేదని, మైనారిటీలు, దళితులు, బలహీన వర్గాలపై దాడులు పెరిగిపోతున్నాయని ,మేధావులతో పాటు ప్రశ్నించే గొంతులను అణిచి వేస్తున్నారని,ప్రజా స్వామ్య హక్కులను హరిస్తున్నారని అన్నారు.



ఈ పరిస్థితుల్లో దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఇందు కోసం రానున్న పార్లమెంట్

ఎన్నికల్లో బిజెపినీ ఓడించాలని,

అప్పుడే రాజ్యాంగానికి రక్షణ ఉంటుందని సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు, కటికరెడ్డి బచ్చన్న యాదవ్, భ్రమండ్లపల్లి యుగేందర్, బూడిద సదశివ నాయకులు చెంచల మురళి, హేమంత్, నల్లగొండ శ్రీనివాస్ కనుకం నరేష్, రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

**భారత రాజ్యాంగ పితామహుడు బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులు అర్పించిన ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్**

**సిద్దిపేట టౌన్, వెలుతురు ఏప్రిల్14:**

డా..బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ కార్యాలయంలో అంబేద్కర్ ఫోటో కి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఫార్మర్ ఫస్ట్ ఫౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్

చక్రధర్ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాలు దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడన్నారు ప్రభుత్వ ఫలాలందరికి చెందాలని సామాజికంగా ఆర్థికంగా అందరినీ సమానంగా చూడాలని రాజ్యాంగాన్ని రూపొందించడంతో నేటికీ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రకారమే దేశం నడుస్తోందన్నారు. విద్యార్థి దశ నుంచే కష్టపడి చదివి ఉన్నత



శిఖరాలను అధిరోహించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు

ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ సమాజానికి చేసిన సేవలను కొని ఆడుతూ ఆయన ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. రాజ్యాంగం మనకు ఇచ్చిన హక్కుల వలనే దేశంలోని ప్రతి పౌరుడు స్వేచ్ఛగా తిరగ గలుగుతున్నామనీ ఈ రాజ్యాంగమే లేకపోతే మన బతుకులు మారేవి కావన్నారు సింబల్ ఆఫ్ ఈక్వాలిటీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందుకే ప్రపంచంలో ఏ ఒక్కరికి దక్కని గౌరవం అంబేద్కర్ సొంతమని అందుకే ఆయన అందరివాడు అయ్యాడని అన్నారు. రాజ్యాంగం పరిరక్షణ కోసం పని చేయాలని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**కొల్చారం 14 ఏప్రిల్ 2024 (వెలుతురు న్యూస్):** కొల్చారం మండల వ్యాప్తంగా ఆదివారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్చారం, సంగాయిపేట, రంగంపేట, కోనాపూర్, పైతర, చిన్న ఘనాపూర్, వరిగుంతం, జలాల్పూర్, కొంగోడు గ్రామాలలో దళిత సంఘాలు, ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీలు, డీజే చప్పుల్లతో గ్రామాలలో ఊరేగింపు నిర్వహించారు. ఇందులో భాగంగా మండల కేంద్రమైన కొల్చారంలో సంజీవులు నేతృత్వంలో యువకులు గ్రామ ప్రధాన వీధుల కుండా బైక్ ర్యాలీ నిర్వహించి, డీజే పులతో అంబేద్కర్ చిత్రపటాన్ని ఊరేగించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ



నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కుల రహిత సమాజాన్ని నిర్మించి ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమైక్యత సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో బేగరి సంజీవులు, మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య, చింతల యాదగిరి, నిమ్మ గల అంజయ్య, బేకరీ సత్యనారాయణ, బేగరి కుమార్, నిమ్మ గల ఎగొండ, బ్యాగరీ సమీర్, వల్లే కృష్ణ, బేగరి సుధాకర్, పోతగల అంజయ్య, పోతగాళ్ల అనిల్, వెంకన్న గారి కరుణాకర్, గడ్డం బాబు, బేగరీ రవి, బ్యాగరి ఇసాక్, బ్యాగరీ యాదగిరి, వెంకట గారి శేఖర్, ఎర్రోళ్ల సాగర్, నిమ్మ గళ్ళ ప్రశాంత్, వల్లే కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

**యువజన కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్**

**సిద్దిపేట రూరల్ వెలుతురు ఏప్రిల్14:** చిన్నకోడూరు మండలం చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకకు హాజరైన అజ్జు యాదవ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలోని అట్టడుగు స్థాయి వారి సాధికారత కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన కృషి మనందరికీ నేటికీ స్ఫూర్తిదాయకమని



అజ్జు యాదవ్ అన్నారు ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని అజ్జు యాదవ్ పేర్కొన్నారు భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చేసిన కృషికి దేశ ప్రజలంతా ఎల్లవేళలా కృతజ్ఞతతో ఉంటారన్నారు

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు కనకరాజు ప్రసాద్ అనిల్ మల్లేశం రమేష్ శేఖర్ ఆనంద్ సంపత్ కిట్టు బాల్ రాజు నరేష్ రమేష్ మహేందర్ పాల్గొన్నారు.

## బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**సిద్దిపేట టౌన్, వెలుతురు ఏప్రిల్14:** బహుజన్ సమాజ్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేటలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి లింగంపల్లి యాదగిరిగారు రాష్ట్ర కార్యదర్శి జక్కుల వెంకట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత మొట్టమొదటి న్యాయశాఖ మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసి అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి పరిచయం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి మేధావి అని సందర్భంగా వారు



కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ ఉపాధ్యక్షుడు పంగబాబు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఇర్ల మల్లేష్ ముదిరాజ్ నంగునూరు మండల అధ్యక్షుడు కాత మహేష్ హర్షవర్ధన్ మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

**అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన ఎంపి బీబీ పాటిల్**

**స్వతంత్రత, సమానత, సోదరభావం అంబేద్కర్ నమ్మే ధర్మం**

**జహీరాబాద్, 14 ఏప్రిల్, వెలుతురు :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎంపీ బీబీ పాటిల్ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సమతా సైనిక్ దళ్ ఆద్వర్యంలో నిర్వహించిన కవాతు కార్యక్రమంలో ఎంపీ బీబీ పాటిల్ పాల్గొన్నారు. అదేవిధంగా దనూరు గ్రామంలో ఎంపీ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశం కోసం చేసిన సేవలు మరువలేమని , అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని కోరారు. స్వతంత్రత, సమానత, సోదరభావం అంబేద్కర్ నమ్మే ధర్మం అని అన్నారు.అంటరానితనం అసమానతలను తొలగించడానికి ఆజన్మాంతం ఆయన కృషి చేశారు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### పర్వేదలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

### పూలమాలలు వేసి నివాళులర్పించిన పర్వేద మాజీ సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 14 (వెలుతురు) :** సమాజంలోని అట్టడుగు స్థాయి వారి సాధికారత కోసం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చేసిన కృషి మనందరికీ నేటికీ స్ఫూర్తిదాయకమని పర్వేద మాజి సర్పంచ్ అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పర్వేద లో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పర్వేద మాజి సర్పంచ్ అనిత సురేందర్ గౌడ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలోని సామాజిక అసమానతలను తొలగించి, అణగారిన వర్గాలకు సమన్యాయం అందించాలనే లక్ష్యంతో డాక్టర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో అనేక అంశాలకు చోటు కల్పించారని ఆయన పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో ఆయన చేసిన కృషికి దేశ ప్రజలంతా ఎల్లవేళలా కృతజ్ఞతతో ఉంటారన్నారు.

.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం

# ప్రతి ఒక్కరికి ఆదర్శం...

### కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పల విద్యా కల్పన ఏకాంత్ గౌడ్..

**శేర్లింగంపల్లి వెలుతురు:** భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతి ఒక్కరికి ఆదర్శమని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల విద్యా కల్పన ఏకాంత్ గౌడ్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ వెంకటేశ్వర్ నగర్ లో కాంగ్రెస్ నాయకులు



సుధాకర్, దుర్గ, మరియు మిత్ర మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఉప్పల ఏకాంత గౌడ్, విద్యా కల్పన, పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం సామాజిక న్యాయం అంబేద్కర్ ఆశయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అల్వాల భాస్కర్, పల్నాటి అశోక్, గణేష్ గౌడ్, జీతేందర్, డి జె రాజు, దయాకర్ రెడ్డి, పల్నాటి రవి, వెంకటస్వామి సాగర్, నాగరాజు, వినోద్, సంధ్య, నాగమణి, నవీన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధిద్దాం

### దళిత సంక్షేమ సంఘానికి 50 వేలు విరాళం అందించిన యుగంధర్ రెడ్డి..

**కూకట్‌పల్లి, వెలుతురు:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం. ఆంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం అంబేద్కర్ 103వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ (రాజీవ్ గాంధీ నగర్, బాలానగర్ బస్ స్టాప్, ఫిరోజ్ గూడ)లో అంబేద్కర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి బాలానగర్ దళిత సంక్షేమ సంఘానికి తన తరపున గత ఏడాది లాగే రూ.50,000 ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రతి ఒక్కరిలో ఉన్నత చదువులు చదివేలా చైతన్యం కలిగించారన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, మేడ్చల్ మల్కాజిగిరి డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, ఏ.బ్లాక్ ఎస్సీ డిపార్ట్మెంట్ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహ, డివిజన్ ఉపాధ్యక్షులు మాదరి శ్రీనివాస్, ముక్తర్, హేమంత్, ఎడ్ల అశోక్, ధనరాజ్ బాలానగర్ దళిత సంక్షేమ సంఘం సభ్యులు మరియు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, దళిత నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్..

### - ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేర్లింగంపల్లి వెలుతురు:** రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, పి జె ఆర్ నగర్ లో గల అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి ప్రధాన రూపశిల్పి స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి దేశంలోనే ప్రముఖ న్యాయనికుడిగా ఆర్థికవేత్తగా సంఘసంస్కర్తగా అంబేద్కర్ ఎంతో ప్రసిద్ధిగాంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు జిల్లా గణేష్ నేత, చిన్నోళ్ల శీను, రాజేష్ చంద్ర, మల్లేష్, సాయి, నాగరాజు, రాజు, రమేష్ సాగర్, రవి, ముజీబ్ సలీం, జనార్దన్ రెడ్డి, రాజు, రాములు, సాయి, బాలస్వామి, మంజుల, సావిత్ర, గణిత, నస్రిన్, ప్రీతి, సురేఖ తదితరులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి, హక్కుల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.. బండి రమేష్...

### రాజ్యాంగ విలువలు, హక్కులు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం..

**కూకట్‌పల్లి, వెలుతురు:** భారత రాజ్యాంగ నిర్మాత భారత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై హక్కుల కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని కూకట్ పల్లి నియోజకవర్గం దయార్ గూడా, వై జంక్షన్, మూసాపేట్ డివిజన్ గూడ్స్ షెడ్ రోడ్ లో, బాలానగర్, చిత్తారమ్మ బస్తీలలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి కుమార్తె మనీషా రెడ్డి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా




నివాళులర్పించారు. అనంతరం పలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికత కోసం తన జీవితం చివరి వరకూ పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అనంతరం సత్యం శ్రీరంగం మాట్లాడుతూ దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు పేదల దరిచేరుతున్నాయంటే దానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే ముఖ్య కారణామన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు మరియు సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం..

### కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్

**కూకట్‌పల్లి, వెలుతురు:** సమాజంలో చైతన్యాన్ని కలిగించేది ఆర్థిక అసమానతలు తొలగించేది విద్య ఒక్కటే అని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వందేళ్ళ క్రితమే నిరూపించారని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కొనియాడారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా అంబేద్కర్ అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ వ్యాప్తంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కెపిహెచ్బి కాలనీ 4వ ఫేస్, టెంపుల్ బస్ స్టాప్, కూకట్ పల్లి దయార్ గూడ, మూసాపేట వై జంక్షన్, ఫతేనగర్, బాలానగర్, హస్మత్ పేట లోగల అంబేద్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలువేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్డులో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని బండి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత సమాజంలో అట్టడుగు పేద ప్రజల అభ్యున్నతికి అంబేద్కర్



చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు.

అట్టడుగు స్థాయి నుంచి దేశంలోనే అత్యున్నత స్థాయికి కేవలం స్వయంకృషితో ఎదిగిన మహనీయుడు అన్నారు. అంబేద్కర్ను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత అభివృద్ధి సాధించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు పథకాల అమలులోనూ మహిళకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి తనయ మనిషా రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ బ్లాక్ అద్యక్షులు నాగిరెడ్డి, కొప్పిశెట్టి దినేష్ కుమార్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, రమేష్, మహేష్, రేష్మ, మణి ,మైకేల్, సంజీవరావు, కృష్ణ రాజ్ పుత్ స్వరూప గౌడ్, చున్నుపాశ, తూము సంతోష్, రాఘవేంద్ర , రజిత, కర్రెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం

# సాధించినప్పుడే అంబేద్కర్‌కు నిజమైన నివాళి

### ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు...

**కూకట్‌పల్లి, వెలుతురు:** ప్రపంచంలో మనుషులను బానిసలుగా చేసి ఎందరో చక్రవర్తులు అయ్యారు కానీ బానిసలను చక్రవర్తులను చేసిన మహా నాయకుడు డా. బిఆర్ అంబేద్కర్ అని సీపీఎం పార్టీ బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలాపురం రాజశేఖర్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్ ముఖ్య



అతిథిలుగా హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసామాజిక సమానత్వం, ఆర్థిక సమానత్వం, రాజకీయ సమానత్వం సాదించినప్పుడే అంబేద్కర్ ఆశయాలు నెరవేరినట్లని, ఆయన ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని అన్నారు. ప్రతి పౌరుడు బిఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని చదవాలని, ఆయన పుస్తకాలను అధ్యయనం చేయాలని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు చైతన్య, సతీష్, రాజులు, జగన్, సుగుణ, భాగ్యలక్ష్మి, శ్రీరామ్, వంశి, అభి, బన్నీ, సాయి, నాగరాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమరసత వేదిక శంకర్పల్లి ఆధ్వర్యంలో

# ఘనంగా జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవము

1.

**శంకర్‌పల్లి ఏప్రిల్ 14 (వెలుతురు):** శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామాజిక సమరసత వేదిక శంకర్పల్లి ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్త దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ సమరసత నిర్మాణం చేయడంలో అంబేద్కర్ కృషి ఎంతో ఉంది. కులం పునాదుల మీద ఒక దేశాన్ని గాని జాతిని గాని నిర్మించలేమని తెలియజేశారు. అలనాటి కాలంలో కూడా సామాజిక సమరసత ఎలా ఉందో శ్రీరాముడు, శబరి మాత ఎంగిలి పండ్లు తినటం, మరియు నిమ్న జాతికి చెందిన వ్యాసుడి గొప్పదనం తెలియచేసే వ్యాస పౌర్ణమి జరుపుకోటం లాంటి ఉదాహరణలు తీసుకొని క్లుప్తంగా వివరించారు.

ఆయన ఎంతో గొప్ప చదువులు చదువుకొని రాజ్యాంగం ద్వారా సామాజిక సమరసత నిర్మాణం చేయడంలో ప్రముఖ పాత్ర వహించాడు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా



సామాజిక సమరసతను పరోక్షంగా సాధించడం జరిగింది అని తెలియజేశారు.

సమాజంలో ప్రతి ఒక్కరు కూడా అంబెద్కర్ నిర్మించిన సామాజిక సమరసత లో భాగస్వామ్యం కావాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో కాశీనాథ్, అంజయ్య గౌడ్ , సంపత్ కుమార్, ఈశ్వరయ్య, నరసింహారెడ్డి, సురేష్, జయరాం, జంగయ్య, మోహన్ రెడ్డి, భక్తప్ప, వెంకట్ రెడ్డి, వెంకటేశ్వరరావు, శ్రీధర్ రెడ్డి, రాజేందర్, కరుణాకర్, వడ్ల శివ, రవీందర్ రెడ్డి, జయరాం రెడ్డి, రవీందర్, నితిన్, ఆకాష్, విశ్వనాథ్ వైభవ్, వికాస్ మొదలైన వారు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కి ఓటు వేయండి...

# అభివృద్ధికి సహకరించండి..

### మోడీకి ఓటేస్తే మరోసారి దేశ ప్రజలను మోసం చేయడం గ్యారెంటీ

### కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డితో కలిసి బొటానికల్ గార్డెన్ పార్కుల్లో మార్నింగ్ వాక్ చేసిన వి.జగదీశ్వర్ గౌడ్..

**శేరిలింగంపల్లి వెలుతురు:** కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ ఇచ్చిందంటే పక్కా అమలు చేస్తుందని, కానీ మోడీ గ్యారెంటీ అంటే మరొకసారి ప్రజలను మోసం చేయడం గ్యారెంటీ అని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గ ఎంపీ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి తో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆదివారం కొండాపూర్ డివిజన్ పరిధిలోని బొటనికల్ గార్డెన్ నందు మార్నింగ్ వాక్ చేసి వాకర్స్ తో ముచ్చటించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతును కోరుతూ, ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కారు వచ్చిన వంద రోజుల్లోనే ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసిన ఘనత తమదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని గెలిపించడం ద్వారా పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి సులభతరం అవుతుందన్నారు. ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పడనుందని, కేంద్రంలో రాష్ట్రంలో తమ కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉంటే రాష్ట్ర అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలో వార్ వన్ సైడ్ ఉందని, కాంగ్రెస్ అభ్యర్థి విజయం ఖాయమని జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేతలు,నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు,మహిళ



నాయకులు, యువజన, విద్యార్థి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ తదితర విభాగాల నాయకులు హాజరయ్యారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి పూలమాల వేసిన డాక్టర్స్..

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్స్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి డాక్టర్స్ కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించాలన్నారు.ఆయన జీవితాన్ని సమాజ స్థాపన కోసం అంకితం చేశారని కొనియాడారు.. అనగారిన వర్గాల అభ్యున్నత కోసం పోరాడిన వీరుడుని పొగిడారు..నేడు సమాజంలో ఆర్ఎంపీ డాక్టర్లుగా ఉన్నామంటే దానికి కారణం అంబేద్కర్ అన్నారు..ఈ కార్యక్రమంలో డాక్టర్ కాటేపల్లి వెంకటేష్ , డాక్టర్ ఎర్రోళ్ల లింగస్వామి, డాక్టర్ దోమలపల్లి కిరణ్, డాక్టర్ అజయ్,డాక్టర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న వాచ్య తండా మాజీ సర్పంచ్ దేవి లాల్

### మరణించిన కుటుంబానికి 5000 ఆర్థికసాయం

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని వచ్యా తండాకు చెందిన కరంటొత్ ద్వాలి అనారోగ్యం తో మరణించగా ఇట్టి విషయం తెలుసుకున్న తండా మాజీ సర్పంచ్



దేవిలాల్ అంత్య క్రియల ఖర్చులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రాజు నాయక్,తెరాస యువజన విభాగం అధ్యక్షుడు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాల వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ని శ్రీ రామ లింగేశ్వర స్వామి జాతర ఉత్సవాల వాల్ పోస్టర్ ని పంచాయతీ కార్యదర్శి కోర్ర నరేష్, దేవాలయ అధ్యక్షులు వడ్డేపల్లి రాములు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 16 నుండి 18 వరకు జరిగే ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు..అలాగే 17న శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ




మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగును గ్రామ ప్రజలు ఈ యొక్క కార్యక్రమాలను విచ్చేసి పాత్రులు కాగలరని కోరారు..ఈ కార్యక్రమంలో మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, మొగుదల సత్తయ్య, సురపల్లి శివాజీ, వీరమల్ల ఓంకార్, ఇడుకుల్లా సురక్షితం, బాకారం నాగరాజు, కొండ రవి,సూరపల్లి జోహార్,సురపల్లి యాదగిరి, ఏర్పుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గాన్ పెట్రోల్ హబ్‌ను ప్రారంభించిన తుమ్మల యుగంధర్...

**ఖమ్మం టౌన్, వెలుతురు న్యూస్:**
ఎదులాపురం క్రాస్ రోడ్ దగ్గరలోని నూతనంగా ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ ప్రారంభించారు. నాణ్యమైన పెట్రోల్ని వినియోగదారులకు ఇవ్వాలని మంచి లాభాలతో వ్యాపారాన్ని అభివృద్ధి చెందాలని ఆశీర్వదించారు. పిలిచిన వెంటనే స్పందించి తన పెట్రోల్ బంక్ ప్రారంభానికి వచ్చినందుకు ఓనర్ పుతంబాక మహేంద్రకుమార్ కృతజ్ఞతలు తెలిపారు. మరియు వినియోగదారు లందరూ నాణ్యమైన పెట్రోల్ కోసం పెట్రోల్ బంక్ ను సద్వినియోగ పరచుకోగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో యుగంధర్ తో పాటు 18వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు తుపాకుల శ్రీను, కూరపాటి ఉదయ్, చిలుకూరి ఉపేందర్, బంటు చరణ్ , కూరపాటి మురళి,కృష్ణ, కృష్ణా రెడ్డి, భాణోతు శ్రీను మరియు పాల్గొన్న ముఖ్య నాయకులు..









## భారత రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి...

### సంస్థాన్‌లో బిజెపి కార్యాలయం ప్రారంభం...

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతిని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళిలర్పించారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవం దర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని, మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

అనంతరం బిజెపి మండలాధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ అధ్యక్షతన బిజెపి మండల పదాధికారులు, బూత్ అధ్యక్షుల సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఈ నెల 14-17 వరకు ప్రతి బూత్ లలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించి,నరేంద్ర మోదీ,కేంద్ర ప్రభుత్వ పథకాలను చేరవేస్తూ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర నర్సింహా జిల్లా నాయకులు వంగరీ రఘు, సూరపల్లి శివాజీ,దాసోజు వెంకటాచారీ, నదగిరి జగత్,జక్కర్తి బిక్షం,బండమీది కిరణ్,కొర్ర శంకర్ చౌహాన్, కుకూడాల మహేందర్ రెడ్డి, ఆరుట్ల వెంకటేష్, గొల్లూరి యాదగిరి,సంపత్తి సుధాకర్ రెడ్డి,సంఘీశెట్టి లక్ష్మినారాయణ,బుస శ్రీను, జక్కర్తి నరసింహా, చిలుకూరి శ్రీను, సూరపల్లి సరితా జవహర్, ఉష్కాగుల గిరిబాబు, వెలిజాల శ్రీను,రాపర్తి ప్రదీప్,గుండు రాజు, కట్కూరి వెంకటేష్,గూడూరి మంజునాథ్ రెడ్డి, కట్కూరి శ్రీకాంత్,బూత్ అధ్యక్షులు,కార్యదర్శులు,వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి

### పూలమాలలు వేసి నివాళులర్పించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్

**తూప్రాన్ వెలుతురు ఎప్రిల్, 14:**
భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్.అంబేద్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఉదయం తూప్రాన్ ఆర్టీసి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ అంబేద్కర్ కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి., లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి (డాక్టరేట్) పట్టాలను పొంది చాలా అరుదైన గౌరవాన్ని సంపాదించాడన్నారు.

న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశాడన్నారు. మొదట్లో న్యాయవాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశాడు. తరువాత భారతదేశ స్వాతంత్ర్యం, పత్రికల ప్రచురణ, దళితుల సామాజిక రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశాడన్నారు. 1956లో ఇతను బౌద్ధ మతాన్ని స్వీకరించడంతో దళితులు సామూహికంగా బౌద్ధంలోకి మత మార్పిడి చేసుకున్నారు.



1990లో భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం భారత రత్నను ఇతనికి మరణాంతరం ప్రకటించింది. భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడు. ఇతను చేసిన విశేష కృషికి ఇతని పుట్టినరోజును "అంబేద్కర్ జయంతి"గా జరుపుకుంటారు.

2012లో ది హిస్టరీ ఛానల్, రిలయన్స్ మొబైల్ భాగస్వామ్యంతో అవుట్ లుక్ మ్యాగజైన్ నిర్వహించిన ది గ్రేటెస్ట్ ఇండియన్ పోల్ లో అతను మొదటి స్థానంలో ఎంపికైయ్యాడన్నారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతీ కృష్ణ, వైస్ చైర్మన్ నందాల శ్రీనివాస్, కౌన్సిలర్‌లు పల్లెర్ల రవీందర్ గుప్త, రామునిగారి శ్రీశైలంగౌడ్,కుమ్మరి రఘుపతి, అంబేద్కర్ సంఘం నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు యావపూర్ యాదగిరి, మాసాయిపేట యాదగిరి, సర్గల రాములు, పర్శ నర్సింగ్‌రావు, సర్గల నర్సింలు, నర్సింగ్ రావు, మహమ్మద్అలీ కో ఆప్షన్ నెంబర్, యాదగిరి, నరసింహ, స్వామీ,కృష్ణ, శ్రీనివాస్, మన్నే శ్రీనివాస్, బాయికాడి అంజి, చిన్నిగ్ మల్లిఖార్జున్, బిక్షపతి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ బాటలో నేటి సమాజం సాగాలి

### అంబేద్కర్ జయంతి ఉత్సవాలు

**బాలాపూర్ వెలుతురు ఏప్రిల్ 14:**
ఆదివారం రోజున భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు బాలాపూర్ గ్రామంలో ఎస్.సి.ఆర్.పి.ఎస్ షెడ్యూల్ క్యాస్ట్ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ బాలాపూర్ శాఖ అధ్యక్షుడు గుండె నాగార్జున బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ యొక్క కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, వివిధ సంఘాల నాయకులు,

మహేశ్వరం నియోజకవర్గ బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, బిజెపి కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, మాజీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ చిగురింత




నరసింహా రెడ్డి, కార్పొరేటర్లు వంగటి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర మహేశ్వరి జైహింద్, బి.ఆర్.ఎస్ నాయకులు కంటెస్టెడ్ కార్పొరేటర్ వంగటి లక్ష్మీ లక్ష్మణ్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు గుండోజు రఘునందన్ చారి, తులసి రామ్, కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బాల్ లింగం జంగయ్య, కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షులు రాఘవేంద్ర రెడ్డి, అంజా బాలరాజు, యాదగిరి, బిజెపి సీనియర్ నాయకులు గడ్డం వెంకటేష్, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం లక్ష్మారెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, పొన్నాల భార్గవ్ రెడ్డి, కురుమ సంఘం అధ్యక్షులు రావుల మల్లేష్, ఇకె సత్యనారాయణ, యువకులు కారగారి అరవింద్, గడ్డం భాను తేజ, గడ్డం రవితేజ, కమల కుమార్, గురువాణి నరేష్, ఎస్.సి. ఆర్.పి.ఎస్ సంఘం సభ్యులు గుండె రాఘవేంద్ర బాబు, దార్చా ఆనంద్, కొప్పుల వినయ్ కుమార్, దర్చా పెద్ద సత్యనారాయణ, దార్చ పవన్ కుమార్, గుండె గణేష్ బాబు, ఎం.సి. శేఖర్, మర్రి వేణుగోపాల్, మర్రి మహేష్ కుమార్, నాలిక శివకుమార్, నాలుక సూర్య ప్రకాష్, దార్చ రాంచందర్, దార్చ నరేందర్, నాలిక శేఖర్, కొప్పుల వినయ్ కుమార్, మరి సాయికుమార్, మరి చిన్న సాయికుమార్, దర్చాచిన్న సత్యనారాయణ, గుండె హరీష్ బాబు, యువకులు చందు, తనుష్ బాబు, విగ్నేష్ బాబు, మరియు అంబేద్కర్ గారి అభిమానులు పాల్గొన్నారు.

## పాత గుట్ట చౌరస్తా వద్ద సిగ్నలింగ్ వ్యవస్థ, రింగ్ రోడ్ ఏర్పాటుకు కృషి చేయాలి

**యాదగిరిగుట్ట వెలుతురు ఏప్రిల్ 14:** యాదగిరిగుట్ట పట్టణంలోని పాతగుట్ట చౌరస్తా వద్ద సిగ్నలింగ్ వ్యవస్థ రింగ్రోడ్ లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి దీనిపై వెంటనే మున్సిపల్ కమిషనర్ దేవాదాయ శాఖ ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని తగిన విధంగా భక్తులు స్థానికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పాతగుట్ట చౌరస్తా వద్ద ఉన్నటువంటి భారీ కేడ్లను తొలగించాల్సిన అవసరం ఉంది ఈ బార్కెడ్ల వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి పట్టణంలోని నాలుగు వైపులకు వెళ్లే స్థానికులు భక్తులు భారీకేడ్ల వల్ల అనేక ఇబ్బందులు ప్రమాదాలకు గురవుతున్నారు ఇక్కడ సరియైన ట్రాఫిక్ పోలీసులకు బాక్స్ సిగ్నలింగ్ వ్యవస్థ లేకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి పాతగుట్టకు వెళ్లే భక్తులు కొండపై నుంచి వచ్చే భక్తులు గుండ్లపల్లి నుంచి వచ్చే భక్తులు అటువైపుకు వెళ్లే దారి లేక ఇబ్బందులకు గురవుతున్నారు .

ఇక్కడ ఒక రింగ్రోడ్ ఏర్పాటు చేసి సిగ్నలింగ్ వ్యవస్థ బాక్స్ ఏర్పాటు చేస్తే పాత గుట్టకు వెళ్లే భక్తులతో పాటు బస్వాపురం ముత్తి రెడ్డిగూడెం గంగసానిపల్లి జంగంపల్లి దాతర్ పల్లి గొల్ల గుడిసెలు అదేవిధంగా యాదగిరిగుట్ట పట్టణంలోని గణేష్ నగర్ లోటస్ టెంపుల్ ఇలా అన్ని ప్రాంతాలకు వెళ్లే దారి ఇక్కడి నుండే ఉంటుంది. ఇందుకోసం పాత గుట్ట చౌరస్తా



వద్ద సరైనటువంటి సిగ్నలింగ్ వ్యవస్థ రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది అదేవిధంగా ప్రత్యేకంగా ట్రాఫిక్కు పోలీసులతో ఒక బాక్స్ను ఏర్పాటు చేయించి ట్రాఫిక్ నియంత్రణ చేయాల్సిన అవసరం ఉంది .ఈ మేరకు ఇప్పటికే దేవస్థానం వారు ఆర్ అండ్ బి శాఖకు కొన్ని సూచనలు చేశారు ఈ మేరకు స్థానిక యాదాద్రి మున్సిపల్ కమిషనర్ ఆర్ అండ్ బి అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని పాత గుట్ట చౌరస్తా వద్ద రోడ్డును సరైన విధంగా అభివృద్ధి చేసి భక్తులు స్థానికులు ఇబ్బందులు లేకుండా చేయాల్సినటువంటి అవసరం ఉంది . పాత గుట్ట కు వెళ్లే భక్తులు పెద్ద ఎత్తున ముఖ్యంగా శని ఆదివారాల్లో భారీ ఎత్తున భక్తుల రద్దీ ఉంటుంది ప్రతిరోజు వచ్చే భక్తులు పాత గుట్టకు వెళ్లిన సమయంలో అక్కడ స్వామి వారి కల్యాణాలు వ్రతాలు చేయించుకునేందుకు పెద్ద ఎత్తున బారు తీరుతారు అదే విధంగా భక్తులు కూడా పెద్ద ఎత్తున ఉంటారు ఈ మేరకు భక్తుల రద్దీ కి అనుగుణంగా పాతగుట్ట చౌరస్తా వద్ద సరైన రోడ్డు సౌకర్యం సిగ్నలింగ్ వ్యవస్థ ట్రాఫిక్ వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది ఈ మేరకు తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు స్థానిక మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకొని తగిన విధంగా భక్తులకు స్థానికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలని స్థానికులు భక్తులు కోరుతున్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో కటకం లోకేష్...

**కరీంనగర్, వెలుతురు, ఏప్రిల్ 14:**
రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి పురస్కరించుకొని కరీంనగర్ లోని కోర్టు చౌరస్తాలో జరిగిన జయంతి వేడుకల్లో బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ కటకం లోకేష్ పాల్గొని, ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కటకం లోకేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు పాటుపడిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. దేశ భవిష్యత్తును ముందుగానే ఊహించి దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని, ప్రజల హక్కుల కోసం పోరాడి ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన అంబేద్కర్ ఆశయ సాధనకు అందరూ కట్టుబడి ఉండాలన్నారు. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే దేశానికి దారి చూపుతుంద న్నారు. అంబేద్కర్ ఆశయ సాధన , ఆలోచన విధానాలు, స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలన్నారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా యువ మోర్చా నాయకులు సింగిరాల రామరాజు , బిజెపి నాయకులు నాగసముద్రం ప్రవీణ్ కుమార్, సోషల్ మీడియా పార్లమెంట్ కన్వీనర్ ఉప్పరపెల్లి శ్రీనివాస్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గుండారపు సంపత్, ఈస పెల్లి మహేష్, కొలిపాక అరవింద్, భరత్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు





**ఇంజాపూర్ వెలుతురు ఏప్రిల్ 14:**
తుర్కయంజల్ పురపాలక సంఘం ఇంజాపూర్ గ్రామంలొ అంబేద్కర్ జయంతి సందర్భంగా ర్యాలీ జెండా ఊపి ప్రారంభించిన బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లీ ప్రతాప్ మరియు మల్లెల ప్రేమ్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగ రక్షణే అంబేద్కర్‌కు నిజమైన నివాళి

### తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నేషనల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు టైగర్ అలీ నవాబ్

**హైదరాబాద్ వెలుతురు ప్రతినిధి ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తున్న మతోన్మాద పాలకుల నుండి రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే బాబా సాహెబ్ అంబేద్కర్ నిజమైన నివాళి అని తెలంగాణ స్టేట్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్బిబి నేషనల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు టైగర్ నవాబ్ పేర్కొన్నారు..

ఆదివారం కోరుట్లలో మహనీయుడు అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన 133 వ జయంతోత్సవాలలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ తో కలిసి పాల్గొన్న టైగర్ నవాబ్ మాట్లాడుతూ దేశాన్ని చిన్నబిన్నం చేస్తు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటు వ్యక్తులకు ధారదత్తం చేస్తు రాజ్యాంగాన్ని సమూలంగా నాశనము చేయాలని ఒంటేద్దు పోకడలో వ్యవరిస్తున్న మనువాదుల కుట్రలను బద్దలు కొట్టాలని టైగర్ నవాబ్ పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వడి నర్సింగ్ రావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్.. అలాగే వారితో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు.. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్.. ప్రజా ప్రతినిధులుబిబీఆర్ఎస్ కౌన్సిలర్లుబిమరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు. పోలీస్ నజర్ న్యూస్ సీఈఓ షేక్ రహీమ్ అలాగే స్థానిక ప్రెస్ క్లబ్ మరియు ప్రెస్ భవన్ మీడియా మిత్రులు పాల్గొన్నారు.



**ఇంజాపూర్ వెలుతురు ఏప్రిల్ 14:** తుర్కయంజల్ పురపాలక సంఘం ఇంజాపూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా నివాళిలు అర్పించిన బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు బోసుపల్లీ ప్రతాప్ మరియు మల్లెల ప్రేమ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**చౌటుప్పల్ మండలం వెలుతురు ఏప్రిల్ 14:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, అంకిరెడ్డిగూడెం గ్రామం,బూత్ నెం 28 లో భారత రాజ్యాంగ ముసాయిదా కమిటీ చైర్మన్ భీమ్‌రావ్ రామ్‌జీ





అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలోని ప్రధాన కూడలి లో బిజెపి గ్రామశాఖ అధ్యక్షులు పాలెం వెంకటేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమం అనంతరం, గ్రామంలో ఇంటి ఇంటికి తిరిగి కేంద్ర పథకాలను పొందిన లబ్ధి దారులను కలవడం జరిగింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ గారిని బలపరిచి బూర నర్సయ్య గౌడ్ గారిని గెలిపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్ ప్రజలను కోరడం జరిగింది.. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు పర్నే శ్రీను రెడ్డి, బూత్ ప్రధాన కార్యదర్శి ఓర్సు రాజు, బత్తుల మహేష్, బడుగు హరినాథ్, ఇమ్మడి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాబాసాహెబ్ అంబేద్కర్‌కి ఘన నివాళులు

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 14:** ఆదివారం రోజున మన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గారు డా. బాబా సాబ్ భీమ్ రావ్ అంబేద్కర్ 133 జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్‌లో చంద్ర నగర్, మరియు ముత్యాల బాగ్ , మరియు రాజ్ మొహల్లా లో అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి నీవళిలు అర్పెంచారు, ఈ ఒక కార్యక్రమం లో జి. రామన్ గౌడ్ గారు, జాకీ హుస్సేన్, మహేష్, సీతారాం రెడ్డి, జైస్వాల్, ప్రియరాజ్ జైస్వాల్, కొండయ్య, సాయి కుమార్, జగదీష్, సుజాత, సందీప్ సింగ్, సత్యం గౌడ్, హితేష్, అభిషేక్, కుమార్, శివ, పలుగొన్నారు





# అంబేద్కర్ ఆశయాలను సాధించాలి

### ఎంపిపి గుత్త ఉమా ప్రేమ్ చంద్ రెడ్డి.

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్ చంద్ రెడ్డి మాట్లాడుతూ సామాజిక మార్పుకు మార్గదర్శకుడు , బహుముఖ వ్యక్తిత్వం కలిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ న్యాయనిపుణుడిగా, విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, సామాజిక సంస్కర్తగా , రాజకీయ నాయకుడిగా మన దేశానికి , సమాజానికి విశేషమైన కృషి చేశారని. నేటికీ, రాజ్యాంగ వ్యవస్థపై ఆయనకున్న బలమైన విశ్వాసమే మన ప్రజాస్వామ్యానికి, సుపరిపాలనకు పునాది అని. అంబేద్కర్ తన జీవితమంతా సమాన సమాజ స్థాపన కోసం అంకితం చేశారని. అదేవిధంగా, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడాడు అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను మనమందరం స్వీకరించి, అంబేద్కర్ ఆశయాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్ట గాలీభ్ రోషన్. యువజన సంఘం అధ్యక్షులు గుండమల్ల సతీష్ కుమార్, సంఘం నాయకులు బల్లెం రామస్వామి,మందుగుల బాలకృష్ణ,మహేశ్వరం స్వామి,



గుండమల్ల మల్లేష్, మందుగుల లక్ష్మయ్య,గుండమల్ల రమేష్...మరియు వివిధ పార్టీల నాయకులు ఉప్పల లింగస్వామీ, కుమ్మరి హక్కుల పోరాట సమితి అధ్యక్షులు చిలువేరు అంజయ్య,ఏరోళ్ల వెంకటేష్,సూపపెల్లి శివాజీ, వీరమల్ల కార్తీక్,చెర్క సత్తమ్మ,చింతకింది ఉష,చంద్రరెడ్డి, తదితులు పాల్గొన్నారు.

## అరుణోదయ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో
# విభూది సురేష్ లాలి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్

### విభూది సురేష్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించిన జూలకంటి గోవర్ధన్ రెడ్డి

**శంకర్ పల్లి ఏప్రిల్ 14 (వెలుతురు):** అకాల మరణం చెందిన అరుణోదయ యూత్ క్లబ్ జనరల్ సెక్రెటరీ విభూది సురేష్ లాలి జ్ఞాపకార్థం విభూది సురేష్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. క్రికెట్ మ్యాచ్ లో గెలుపొందిన విన్నర్ అండ్ రన్నర్లకు బహుమతులు అందజేశారు. విభూతి సురేష్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జూలకంటి గోవర్ధన్ రెడ్డి 50 వేల ఆర్థిక సహాయం మరియు కుద్దూస్ బాయ్, మజ్జు భాయ్ కలసి పదివేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ యూత్ క్లబ్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభూది సురేష్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు.

ఈ కార్యక్రమంలో అరుణోదయ యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు ప్రకాష్ గుప్తా, కాశెట్టి మోహన్, శంకర్ పల్లి మాజీ సర్పంచ్ సాత ప్రవీణ్ కుమార్, మోహన్ రెడ్డి, ప్రణీత్ కుమార్, చిన్నన్న, నాగభూషణం గౌడ్ అరుణోదయ యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలు

**యాదాద్రి భువనగిరి జిల్లా,(వెలుతురు):** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామంలో ఈరోజు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క 133వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సంఘ సభ్యులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ...

అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం జీవితాంతం పరితపించిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ప్రభుత్వాలు మారినా, పాలకులు మారినా.. బడుగు, బలహీన వర్గాల హక్కులకు ఎలాంటి అవరోధాలు కలగకూడదనే ఉద్దేశంతో, వారికి కచ్చితమైన భరోసాని, భవిష్యత్తుని ఇచ్చేలా రాజ్యాంగాన్ని రూపొందించిన దార్శనికుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో చిత్రకంటి నాగరాజు, చిత్రకంటి స్వామి, కొమ్ము లక్ష్మణ్, బజ్జూరి సురేష్, భాషపాక నరేష్, బర్ల సతీష్ కుమార్, కొమ్ము మత్స్యగిరి, కొమ్ము నవీన్, భూపెళ్ళి అంజనేయులు, బజ్జూరి మహేష్, మద్దెగల్ల చింటూ, చిత్రకంటి



సాయి, కొమ్ము రోహిత్, బర్ల మణిశంకర్, చిత్రకంటి సంజయ్, భూపెళ్ళి బిట్టు, వెల్మజాల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం..
# ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం..

### బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులుకుమార్ యాదవ్

**శేర్లింగంపల్లి వెలుతురు:** అణగారిన వర్గాల కోసం పీడిత జనాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి డాక్టర్



బాబాసాహెబ్ అంబేద్కర్ అని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆల్విన్ కాలనీ డివిజన్, ఎల్లమ్మబండ, పి జె ఆర్ నగర్ కాలనీలో బిజెపి నాయకులు సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో కుమార్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అన్నారు. అంబేద్కర్ ప్రపంచ మేధావి, నిగర్వి, నిరాడంబర వ్యక్తి అని కొనియాడారు. భారత ప్రజాస్వామ్యం ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా రాజ్యాంగాన్ని రచించిన మేధావి అంబేద్కర్ అన్నారు. అందుకే భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. దళిత వాడలో పుట్టినప్పటికీ, ఎన్నో అవమానాలను ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి దళిత సమాజానికి దిక్సూచిగా నిలిచిన నాయకుడు అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కేశవరావు, నర్సింగ్ యాదవ్, నరసింహాచారి, మనుభూషణ్, కమలాకర్ రెడ్డి, రఘు, సుధాకర్, చాంద్ పాషా, నరసింహ,బాబ్జి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
# 133వ జయంతి వేడుకలు

### ప్రముఖ పారిశ్రామికవేత్త కునూరు సాయి కుమార్ గౌడ్

**వెలుతురు న్యూస్: యాదాద్రి జిల్లా:** రామన్నపేట మండలం బోగారం గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త కునూరు సాయి కుమార్ గౌడ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు మేడి కృష్ణ, అంబేద్కర్ యువజన సంఘం కమిటీ అధ్యక్షులు మేడి రవీందర్, విగ్రహం కమిటీ కోశాధికారి మేడి నరసింహ, కమిటీ



గౌరవ అధ్యక్షులు మేడి యాదయ్య, మాజీ ఎంపిటిసి మేడి రామలింగం, మాజీ వార్డ్ మెంబర్ మేడి యాదయ్య, చింతల మల్లేష్,మేడి చిరంజీవి,మేడి శివ, మేడి ముఖేష్ ,గుంజా ఆంజనేయులు, గుంజ మహేష్, మేడి మల్లేష్,కునూరు రాజు గౌడ్, జాల శ్రీనివాస్, బద్దుల మహేష్ , బద్దుల రాజు, చిరగోని నవీన్ గౌడ్, గుంజ గణేష్, గుంజ కనకయ్య, గుంజ సత్తయ్య, ఏర్పుల కిరణ్, మేడి స్వామి, మేడి లింగస్వామి, కునూరు వెంకన్న, మోహిన్ తదితరులు పాల్గొన్నారు.



# డా. అంబేద్కర్ 133వ జయంతి వేదికలలో పాల్గొన్న బొంగు రఘు గౌడ్

**ఎల్ బి నగర్ వెలుతురు ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత డా" బాబా సాహెబ్ అంబేద్కర్ గారి 133వ జయంతి పురస్కరించుకొని ఎల్ బినగర్ లో ఉశ్చవ కమిటీ నిర్వాహకులు ఆడాల రమేష్ గారు, నర్సింగ్ గారు నిర్వహించిన జయంతి కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జాతీయ సంగం అద్యక్షులు, బీజేపి నాయకులు బొంగు రఘు గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. బొంగు రఘు గౌడ్ మాట్లాడుతూ అంబేద్కర్ గారు చేసిన త్యాగం, దేశం కోసం, బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను, అదేవిధంగా రాజ్యాంగ రూప కల్పన కు చేసిన కృషిన గుర్తు చేస్తూ ఓటు ను అమ్ముకున్న వర్గాలు అభివృద్ధి చెందలేరని, మరియు సేవచేసే అవకాశాలు అందిపుచ్చుకోలేరన్నారు, ప్రజాస్వామ్య దేశంలో ఓటు అనేది ఆయుధమనీ అది అసలైన భలం, ధనం కూడా అని, అది వేల కట్టలేని సంపద అని గుర్తు చేశారు. కార్యక్రమములో ఆడాల రమేష్ గారు, నర్సింగ్, భిక్షపతి, దేవేందర్, సాగర్, ఉపేంద్ర, శ్రీకాంత్, జగన్నాధం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**చౌటుప్పల్ వెలుతురు ఏప్రిల్ 14:** భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాణ కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించు కొని చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రమణ






గోని శంకర్, జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, ఆలే చిరంజీవి, కాసుల వెంకటేశం, ఉబ్బు బిచ్చయ్య, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య, ఉష్కాగుల శ్రీశైలం, బుడ్డా సురేష్, ఊదరి రంగయ్య, పర్ని శ్రీనివాసరెడ్డి, గట్టు మొగిలయ్య, సంద గళ్ళ కిరణ్, పోలేపల్లి నవీన్, మహేష్, లింగస్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## చిట్కుల్ గ్రామంలో ఘనంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

### దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి : కాట శ్రీనివాస్ గౌడ్

**పటాన్ చెరు వెలుతురు ఏప్రిల్ 14:** పటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలోని సన కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా సాగాయి. ఈ సందర్భంగా పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్



పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు ఈ ఉత్సవానికి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు శ్రీనన్న గారిని వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేసి వారిని ఘనంగా సన్మానించారు.



**వెలుతురు రాజేంద్రనగర్ ఏప్రిల్ 14:** మేధావి, విద్యావేత్త, రచయిత, బవుముక ప్రజ్ఞశాలి, రాజ్యాంగ నిపుణులు, దళిత బహుజన బాంధవుడు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకుడు భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలయేసి నివాళులు అర్పించిన బిజెపి రాష్ట్ర సీనీయర్ నాయకులు బొక్క బాల్ రెడ్డి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com